క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలోకి చేరిక



పార్టీలో చేరిన టీడీపీ, జనసేన పార్టీల నాయకులతో ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్

హిందూపురం: టీడీపీ, జనసేన పార్టీల నుంచి సుమారు వంద మంది యువకులు ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ సమక్షంలో వైఎస్సార్‌సీపీ చేరారు. ప్రశాంత్‌నగర్‌లో నవీన్‌నిశ్చల్ కార్యాలయం వద్ద మంగళవారం బాపూజీనగర్ రాంబాబు, శ్రీన, మోత్కుపల్లి మూర్తి నేతృత్వంలో సుమారు వంద మంది టీడీపీ, జనసేన పార్టీల యువ నాయకులు నవీన్‌నిశ్చల్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి చూసే పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. నవీన్‌నిశ్చల్ మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని చెప్పారు. జగనన్న పాలనలో యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

పెనుకొండ: పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టు (బీఎస్సీ కంప్యూటర్ సైన్స్) భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు తెలిపారు. ఈనెల 6వ తేదీలోపు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

గోరంట్ల: పట్టణంలోని కదిరి– హిందూపురం రోడ్డు నుంచి ముస్లిం కబరస్తాన్ వరకు రూ.30 లక్షల ఎంపీ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ మంగళవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.

వాహనాల తనిఖీ

హిందూపురం అర్బన్: పట్టణంలో తెలుగుతల్లి విగ్రహం, చిన్నమార్కెట్, అంబేడ్కర్ సర్కిల్, గాంధీ సర్కిల్, రహమత్‌పూర్ సర్కిళ్లలో సోమ,మంగళవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. డ్రైవింగ్, వాహన లైసెన్స్‌లు పరిశీలించి లేని వారికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. తనిఖీల్లో వన్‌టౌన్, అప్‌గ్రేడ్, టూటౌన్ సీఐలు వి.శ్రీనివాసులు, వై శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి



విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మడకశిరరూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కల్లుమర్రి ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ కుమార్ రాజు, ఆర్డీ మల్లికార్జున సూచించారు. కల్లుమర్రి ఉన్నత పాఠశాలకు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న 39 మంది విద్యార్థులకు ఆర్డీటీ ఆధ్వర్యంలో మంగళవారం సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏటీఎల్ సుదర్శన్ రెడ్డి, హెచ్‌ఎం కృష్ణమోహన్‌రెడ్డి, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులను రక్షణశాఖపై అవగాహన



మాట్లాడుతున్న ప్రియాంక సుభాష్ భారతీయ

పెనుకొండ: సీఎస్‌ఆర్ క్రింద ఆర్మీ ప్రాజెక్ట్‌ను సమత గ్రామీణ విద్యాభివృద్ధి సంస్థ జిల్లాలోని 65 పాఠశాలల్లో విద్యాశాఖ సహకారంతో చేపడుతోంది. ఇందులో భాగంగా విద్యార్థులను రక్షణశాఖపై అవగాహన కల్పించి వారిలో ఉన్నత భావాలు నెలకొల్పనున్నారు. ఈ నేపథ్యంలోనే పట్టణంలోని శాంతి నికేతన్, గ్లోబల్‌జెన్ ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో సమతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. న్యూఢిల్లీకి రక్షణ శాఖకు చెందిన ప్రియాంక సుభాష్ భారతీయ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ రక్షణలో భారత రక్షణ సేవలు వెల్లకట్టలేనివన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సమతా సంస్థ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, సిబ్బంది వెంకటేసులు ఎంఈఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష .. ప్రజలకు శ్రీరామరక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు శ్రీరామ రక్షగా నిలుస్తోంది. ఇప్పటికే వైద్యసిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగానే హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో మంగళవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

- అన్ని ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు
- ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్న ఎమ్మెల్యేలు శంకరనారాయణ, తిప్పేస్వామి
- ఉచితంగా వైద్యం, మందుల పంపిణీపై ప్రజల హర్షం



మడకశిర: మహిళకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



గోరంట్ల : షుగర్ టెస్టు చేయించుకుంటున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

మడకశిరరూరల్: రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గ్రామస్థాయిలోనే అన్ని రకాల వాధులకు ఉచిత వైద్య చికిత్సలు అందించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని మణూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరై రోగులకు అందిస్తున్న వైద్య చికిత్సలను పరిశీలించారు. అనంతరం రోగులతో వైద్య శిబిరం నిర్వహణ, చికిత్సలు ఎలా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొద్దిసేపు చికిత్స కోసం వచ్చిన రోగులకు ఎమ్మెల్యే తిప్పేస్వామి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారంను బాలింతలు, గర్భిణులు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామలింగమ్మ, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, సీడీపీఓ నాగమల్లేశ్వరి, ఎంపీడీఓ సోనిబాయి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో...

గుడిబండ: మండల పరిధిలోని ఎస్.రాయాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ కావడంతో కొంత మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం టీడీపీ మాజీ మండల కన్వీనర్ రామతమ్మన్నకు కంటి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాధమ్మ, ఎంపీడీఓ రామారావు, మండల కన్వీనర్ డీ.ఎల్.యంజారేగౌడు, మండల సచివాలయ కన్వీనర్ శివకుమార్, సర్పంచులు కవిత, రంగస్వామి, రాధమ్మ, ఎంపీటీసీ రత్నమ్మ, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చాను. మండల కేంద్రమైన గోరంట్లలోని 1వ సచివాలయంలో సర్పంచ్ సరోజబాయి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే శంకరనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిన ఏకైక సీఎం జగన్ అని కొనియాడారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించి ప్రభుత్వ ఉచిత సేవలు పొందడానికి వైద్య సిబ్బంది, అధికారులు కృషిచేయాలని సూచించారు. అనంతరం ఆయన వైద్యాసిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మందుల స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ సభ్యులు పాలేజయరాంనాయక్, మండల ఉపాధ్యక్షులు నాగభూషణరెడ్డి, జిల్లా కోఆప్షన్‌సభ్యులు బాషా, ఆరోగ్య సురక్ష జిల్లా కోఆర్డినేటర్ కుళ్లాయినాయక్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ రంగనాయకులు, ఎంపీడీఓ రఘునాథగుప్తా తదితరులు పాల్గొన్నారు.

సీఎం దేవుడు లాంటివారు



ఆర్థిక స్తోమత లేక కంటి బాధతో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటున్న అవ్వా, తాతల కష్టాలను గుర్తించిన ఏకైక సీఎం వైఎస్ జగన్. గ్రామ స్థాయిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంతో అవ్వా, తాతలకు దేవుడులా నిలిచారు. పైసా ఖర్చు లేకుండా వైద్య శిబిరం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించడంతో సంతోషంగా ఉంది. – సరోజమ్మ , ఎం రంగాపురం, మడకశిర

ఉచితంగానే మందులిచ్చారు



గ్రామ స్థాయిలోనే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించి అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించడం హర్షణీయం. దగ్గు జ్వరం, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న సమయంలో వైద్య శిబిరంలో పైసా ఖర్చులేకుండా వైద్యం చేసి మందులిచ్చారు. – రామప్ప, ఉప్పిడిపల్లి, మడకశిర



పెనుకొండ రూరల్: దుద్దేబండలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌ఓ ఎస్‌వీ కృష్ణారెడ్డి



చిలమత్తూరు: టేకులోడులో కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు



అగళి: వైద్యశిబిరంలో రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ శివానంద



హిందూపురం: గొల్లాపురంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం



లేపాక్షి: వృద్ధులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి



పరిగి: 'జగనన్న ఆరోగ్య సురక్ష 'లో మందులు పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



రొద్దం: చోళేమర్రిలో వైద్య పరీక్షలకు తరలివచ్చిన ప్రజలు



రొళ్ల: గుడ్డగుర్కిలో వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది, హాజరైన అధికారులు



అమరాపురం: ఐసీడీఎస్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ మంజువాణి

వైఎస్సార్‌టీఎఫ్ మండల అధ్యక్షుడిగా నాగశేఖర్



నాగశేఖర్, అధ్యక్షుడు



శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి

పెనుకొండ: మండల వైఎసార్ టీఎఫ్ నూతన అధ్యక్షుడిగా నాగశేఖర్ నియమితులయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులుగా శారద, అధ్యక్షుడిగా నాగశేఖర్, ప్రధాన కార్యదర్శిగా శివారెడ్డి, కోశాధికారిగా రాజవర్దన్, ఉపాధ్యక్షులుగా రాజేష్‌నాయక్, వెంకటేసులు, వలీవుల్లా, హేమలత, విజయలక్ష్మి, కార్యదర్శులుగా విజయకుమార్, వెంకటనాయక్, భోగేశ్వరి, షెహబాజ్, భాను, సత్యవతి, జిల్లా కౌన్సిలర్లు జయరామిరెడ్డి, విజయ్‌కుమార్‌నాయక్, హనుమంతరెడ్డి, శ్రీనివాసులు, హరిత, ఆడిట్ కన్వీనర్‌గా మురళీధర్‌రెడ్డి, మెంబర్లుగా వరప్రసాద్, నాగేంద్రలను ఎన్నుకున్నారు.

గాంధారి విద్యతో జ్ఞాపకశక్తి పెరుగుదల



గాంధారి విద్య శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

పావగడ: పట్టణంలోని బ్రైట్ ఫ్యూచర్ కంప్యూటర్ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన గాంధారి విద్య శిక్షణ శిబిరం జరిగింది. గురువు శివనాగయ్య సిద్ధ మఠ మాట్లాడుతూ గాంధారి, ఏకలవ్య విద్య నుంచి పిల్లలు చదువుకున్న విషయాలను మరచిపోరని, జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో బ్రైట్ ఫ్యూచర్ కంప్యూటర్ కేంద్రం సీఈఓ శ్రీధర గుప్త, రోటరీ క్లబ్ అధ్యక్షుడు సత్య లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఆర్డీటీ చేయూత

పరిగి: మండలంలోని మోదా జిల్లా పరిషత్ పాఠశాలలో ఫుట్‌బాల్ క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందించి ఆర్డీటీ సంస్థ చేయూత ఇచ్చింది. పాఠశాలలోని ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఫుట్‌బాల్‌తో పాటూ బూట్లు, సాక్సులు అందించారు. మంగళవారం స్థానిక పాఠశాలలో మండల ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్‌ఎం ఉమాదేవి సమక్షంలో వాటిని అందించారు. చదువుతో పాటూ క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి కార్తీక్, పీడీలు నరసింహమూర్తి, నాగభూషణ, ఉపాధ్యాయులు నరసింహమూర్తి, లక్ష్మీదేవమ్మ, కోచ్‌లు సాయి, దుర్గ, పవన్, జబీవుల్లా పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

గోరంట్ల: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో 11వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 'ఏపీకి జగనే ఎందుకు సీఎం కావాలంటే' అనే కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శంకరనారాయణ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఆధ్వర్యంలో 'ఏపీకి జగనే ఎందుకు సీఎం కావాలంటే' కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ గ్రామస్థాయిలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, గృహసారథులు సమష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పార్టీలో చిన్న, చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకొని ముందుకు సాగాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో జగన్నే మళ్లీ సీఎంగా చేసుకునేలా కృషి చేయాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

రొద్దం: మండల పరిధిలోని నారనాగేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న దాదు అనే విద్యార్థి రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం రంగప్ప, పీఈటీ మహేష్ మంగళవారం తెలిపారు. డిసెంబర్ నెలలో కడపలో జరిగే పోటీలలో దాదు పాల్గొంటారన్నారు.

మడకశిరరూరల్: అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్ -19 ఎస్సీజీ ఎఫ్ క్రీడ పోటీల్లో గుండుమల బాలుర గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మురళీధర్ రావు తెలిపారు. వివిధ విభాగాల్లో ఎంపికైన విద్యార్థులు మణికంఠ, వేణు, సాయినాథ్, రమేష్, ఆదర్ష్, ప్రవీణ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.



దాదు



హనుమంతు

గుడిబండ: మండల పరిధిలోని ఎస్.రాయాపురంకుచెందిన శివన్న, కెంచమ్మ దంపతుల కుమారుడు హనుమంతు ఎస్.రాయాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. గత నెలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి అండర్-17 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధాయుడు రామ్మూర్తి తెలిపారు.

కెనరాబ్యాంకు నూతనశాఖ ప్రారంభం



గోరంట్లలో కెనరాబ్యాంక్ నూతన శాఖను ప్రారంభిస్తున్న జీఎం రవివర్మ

గోరంట్ల: అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించడమే కెనరాబ్యాంక్ లక్ష్యమని, బ్యాంక్ సేవలను వినియోగించుకొని కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధించుకునేలా కృషిచేయాలని కెనరాబ్యాంక్ జీఎం రవివర్మ పేర్కొన్నారు. మంగళవారం గోరంట్ల పట్టణంలోని ఈడిగ వెంకటరమణప్ప (దుబ్బన్న) కాంప్లెక్స్‌లో కెనరాబ్యాంక్ నూతనశాఖను జీఎం ప్రారంభించారు. జీఎం మాట్లాడుతూ కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో వ్యవసాయ రుణాలతో పాటు అన్ని రకాల రుణాలను ప్రజలకు అందజేస్తున్నామన్నారు. రుణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ లారెన్స్, గోరంట్ల నూతన బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్ ,డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, ఖాతాదారులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఐరన్ అపహరణ

పెనుకొండ రూరల్: మండలంలోని గుట్టూరు ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం రాత్రి ఐరన్ చోరీకి గురైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలోని ఓ గదిలో నిల్వ ఉంచిన ఐరన్ పోళ్లను తలుపుకు కన్నం వేసి అపహరించుకెళ్లారన్నారు. ఎంఈఓ సుధాకర్ స్కూల్‌ను పరిశీలించి కియా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నిర్మాణ పనుల పరిశీలన

మడకశిర: పట్టణంలోని మధుగిరి సర్కిల్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం వార్డు సచివాలయ నిధులతో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాపు పనులను మంగళవారం కౌన్సిలర్ సుభద్ర పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రయాణికులకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. అదే విధంగా 17 వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు.

రేపు వైఎస్సార్‌పీపీ కార్యకర్తల సమావేశం

రొళ్ల: స్థానిక లక్ష్మీనరసింహస్వామి కమ్యూనిటీ భవనం ఆవరణలో గురువారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు తిప్పేస్వామి ఆధ్వర్యంతో ఏపీకి జగనే సీఎం ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంపై శిక్షణ నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.నరసింహారెడ్డి తెలిపారు. మండలస్థాయి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరుకావాలన్నారు.

మారెమ్మకు జ్యోతుల ఉత్సవం

అమరాపురం: మండల పరిధిలోని బసవనపల్లిలో వెలసిన మారెమ్మకు మంగళవారం బసవనపల్లి, అలదపల్లి, గుణేహళ్లి, కెంకర గ్రామాల మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. జ్యోతులను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి సమర్పించారు.

మొక్కజొన్నలో పంటకోత ప్రయోగం

హిందూపురం అర్బన్: మండలంలోని గోళ్లాపురంలో ఖరీఫ్‌కి సంబంధించి మొక్కజొన్న తోటలో మంగళవారం వ్యవసాయ అధికారులు పంటకోత ప్రయోగాలు చేపట్టారు. గోళ్లాపురం గ్రామానికి చెందిన చౌడమ్మ అనే మహిళా రైతు బోరు కింద సాగు చేసిన పొలంలో పంట కోత ప్రయోగం చేశారు. 5''5 మీటర్ల విస్తీర్ణంలో 14.150 కిలోలు, బాబయ్య పొలంలో 11.900 కిలోలు దిగుబడి వచ్చింది. పంటకోత ప్రయోగాల్లో తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీఓ నరేంద్రకుమార్, ఏఓ సురేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

లేపాక్షి: మండలంలోని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు కింద జరుగుతున్న పనులను మంగళవారం ఉదయం మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ పరిశీలించారు.

అనంతపురానికి వెళ్లి పింఛన్ అందజేత



టీడీపీ నేత నంజుండప్పకు పింఛన్ డబ్బులు అందిస్తున్న వలంటీర్ సురేష్

పరిగి: మండల కేంద్రంలోని 90 ఎస్సీ ఇండ్ల కాలనీలో తెలుగుదేశం పార్టీకి చెందిన నంజుండప్పకు స్థానిక వలంటీర్ సురేష్ అనంతపురానికి వెళ్లి పింఛన్ నగదును అందించాడు. పరిగి మేజర్ పంచాయతీ 12వ వార్డు మెంబర్, టీడీపీ నాయకుడు నంజుండప్పకు ఇటీవల కట్టెలు కొట్టడానికి వెళ్లి ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం అనంతపురంలోని కిమ్స్ సవీర ఆసుపత్రికి వెళ్లాడు. నంజుండప్ప అనంతపురంలో ఉన్నాడని తెలుసుకున్న వలంటీర్ సురేష్ మంగళవారం ఉదయం సొంతఖర్చులతో బయలుదేరి వెళ్లాడు. అనంతపురంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నంజుండప్పను కలిసి, వేలిముద్రలు వేయించిన అనంతరం డప్పు కళాకారుల విభాగంలో రూ.3 వేల పింఛన్ డబ్బును అందజేశారు. ఈ సందర్భంగా సురేష్‌ను స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.